
2026వ సంవత్సరం అదృష్టవంత మైనది, ఎందుకంటే మీరు ఈ సమ యంలో జీవిస్తున్నారు. మీరు ప్రపం చం కోసం జీవిస్తున్నప్పుడు, ప్రపం చం అదృష్టవంతురాలు అవుతుం ది. మీరు మీ కోసం కాదు, ప్రపంచం కోసం జీవిస్తున్నారు. ప్రపంచానికి ఏ ది అవసరమో లేదా కావాలో, దాని కోసం మీరు ఉన్నారు. కాబట్టి, ఈ సమయంలో మీరు ఈ భూమిపై ఉ న్నందుకు ఈ సంవత్సరం అదృష్ట వంతమైనది.కాలం మీ ఉనికిని వే డుకగా జరుపుకోనివ్వండి. మీరు ఎ ప్పటిలాగే నవ్వుతూ ఉండండి. సా ధారణంగా ప్రజలు నూతన సంవ త్సరం కోసం ఒక కోరిక కోరుకుంటా రు. ఈ సంవత్సరం, ఏ కోరికా కోరు కోవద్దు. నూతన సంవత్సరమే మి మ్మల్ని వేడుకగా జరుపుకోని వ్వం డి. అది మీకు మంచి విషయాలను తీసుకురావాలనుకుంటే, తీసుకు రానివ్వండి. అది దాని ఇష్టం. సా ధారణంగా మీరు వేడుకల్లో ముని గి శ్రీపోతారు. మీరు కాలాన్ని మిమ్మ ల్ని వేడుకగా జరుపుకోనిచ్చి నప్పు డు, మీరు వేడుకల మధ్య సాక్షిగా ఉంటారు.

- గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 71 | ఆదివారం | 11 జనవరి 2026 | పేజీలు : 04 వెల ₹5

# యంత్రాలనే కాకుండా ప్రజల నాడీ పట్టుకోండి

## హెచ్ఐసీసీలో జరిగిన 'ఫెలోస్ ఇండియా' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



- ప్రజారోగ్య సంరక్షణకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పష్టీకరణ
- హెల్త్ పాలసీల రూపకల్పనలో వైద్యుల సలహాలు తీసుకుంటాం
- పాఠశాల విద్యార్థులకు సీపీఆర్ నేర్పించాలని పిలుపు
- నేను సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌ను: సీఎం
- లైఫ్ సైన్సెస్, ఫార్మా హబ్‌గా హైదరాబాద్ ఎదుగుదల
- తెలంగాణ గ్లోబల్ హెల్త్ హబ్‌గా మారాలని ఆకాంక్ష

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వైద్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినప్పటికీ, వైద్యులు తమ సామాజిక బాధ్యతను, మానవీయ కోణాన్ని విస్మరించవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫెలోస్ ఇండియా' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్య వృత్తి కేవలం చికిత్సకే పరిమితం కాకూడదని, అది సమాజ సేవలో అంతర్భాగమని గుర్తుచేశారు. ప్రస్తుతం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, వైద్యులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. అయితే కేవలం యంత్రాలు, రిపోర్టుల మీదనే ఆధారపడకుండా ప్రజల నాడి పట్టుకోవడం కూడా అంతే ముఖ్యమని హితవు పలికారు. రోగిని మానసికంగా అర్థం చేసుకుని వైద్యం అందించాలని, గుండె జబ్బుల నివారణలో అందరూ భాగస్వాములు

మిగతా 2 లో

# స్వాభిమాన్ పర్వ్

## సోమనాథ్ దేవాలయంలో మోడీ ప్రత్యేక పూజలు

**ఆలయంపై మొదటి దాడి జరిగిన వెయ్యేళ్లు**

**స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా ఓంకార్ మంత్ర, మెగా డ్రోన్ షో**

**నేడు ప్రత్యేక ప్రార్థనలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు.



4

# 'తెలంగాణ'కు ఆర్థికసాయం

- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి




3

# సంక్షోభంలోకి కాంగ్రెస్సే కారణం



**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం**

**నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు.

# ఆత్మవిశ్వాసం అన్నింటా విజయం

- చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి
- మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్



వివరాలు 4వ పేజీలో



# ఇరాన్‌లో ఇంతింతై వటుడింతై

## రగులుతోన్న ప్రభుత్వ వ్యతిరేక జ్వాలలు

**ఆందోళనకారులను దేశ శత్రువులుగా పరిగణిస్తామని ప్రకటన**

గత రెండు వారాలుగా ఇరాన్‌లో రగులుతున్న ప్రభుత్వ వ్యతిరేక జ్వాలలు అంతకంతకూ ఉధృతమవుతుండగా, ఆందోళనకారులపై అక్కడి ప్రభుత్వం కఠిన వైఖరితో ముందుకెళ్తోంది. నిరసనల్లో పాల్గొంటే దేశద్రోహులుగా పరిగణించి మరణశిక్షలు విధిస్తామని హెచ్చరిస్తూనే, మరోవైపు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెంచేసింది.

3

# ఆల్మంట్ కిడ్‌పై ఆంక్షలు

దగ్గు మందుపై వినియోగాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశం




# ప్రతీకార ప్రచారాలు

## ఇప్పటికే సగం సచ్చినా... ఇంకా కోపముంటే ఇంత విషమివ్వండి

## మహిళా ఐఏఎస్ పై నిరాధార కథ నాలు మంచిది కానేకాదు

**కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దని మంత్రి కోమటిరెడ్డి హితవు**

కొందరు మంత్రులు, మహిళా ఐఏఎస్ అధికారిని లక్ష్యంగా చేసుకుని వస్తున్న వార్తలను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో, కొన్ని ఛానళ్లలో మహిళా అధికారులపై అసభ్యకరమైన భాషలో వార్తలు రాయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



02

# తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన

# సంక్షోభంలోకి కాంగ్రెస్సే కారణం

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరపున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు. ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

# తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, తెలంగాణలోని సాధ్యమైనన్ని మున్సిపల్ స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దించుతామని పార్టీ స్పష్టం చేసింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే తన కార్యచరణను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీరమహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ ఎన్నికల ద్వారా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన భావజాలాన్ని తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని జనసేన వెల్లడించింది. పవన్ కళ్యాణ్ కి తెలంగాణ ప్రాంతం పట్ల ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రజలకు వివరించి, రాష్ట్రంలో ఒక సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే ఈ పోటీ వెనుక ఉన్న అసలు లక్ష్యమని పార్టీ తన ప్రకటనలో వివరించింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ ఇవ్వడంతో తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారనున్నాయి. 2019 ఎన్నికలలో నేరుగా ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేసినా, కేవలం ఒక సీటు మాత్రమే గెలిచింది. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమి స్థాపించి, 21 సీట్లకు గాను 21 సీట్లు గెలిచి వందశాతం స్ట్రైక్ రేటు సాధించించి. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందింది.



# అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డి అరెస్టు

**సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు**







**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. చోరీ కేసులో రికవరీ చేసిన సొమ్మును వాడుకున్న కేసులో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతను రిమాండ్‌లో ఉన్నట్లు సమాచారం. మరోవైపు సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు కొనసాగుతోంది. అంబర్‌పేట ఎస్ఐ భానుప్రకాశ్‌కు సంబంధించిన 9 ఎంఎం సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ వ్యవహారం ఇప్పటికీ కొలిక్కి రాలేదు. విజయవాడలో ఓ లాడ్జిలో తాను చదువుకునే పుస్తకాల దగ్గర పెట్టుకున్నప్పుడు అది మిస్ అయిందంటూ ఎస్ఐ చెప్పడంతో హైదరాబాద్ పోలీసులు విజయవాడలోని లాడ్జి, అందులో పనిచేసే బాయ్స్, హోటల్ యజమానిని ప్రశ్నించారు. సీసీటీవీ ఫుటేజ్ కూడా పరిశీలించారు. తుపాకీకి సంబంధించిన ఆనవాళ్లు కనిపించలేదు.. అసలు ఆ తుపాకీ వ్యవహారమేంటో తమకు తెలియదని లాడ్జి యాజమాన్యం చెప్పినట్లు సమాచారం. బెట్టింగ్ బాబు భాను ప్రకాశ్ తన జల్సాల కోసం తుపాకీని అమ్మేశాడంటూ ఆయన బ్యాచ్‌మేట్స్ చెప్పుకుంటున్నారు. తాను ట్రైనింగ్ తీసుకునే సమయంలో కూడా విపరీతంగా బెట్టింగ్ ఆడేవాడని, ఆ తర్వాత తన ఇంట్లో బంగారం తీసుకొచ్చి కూడా బెట్టింగ్‌లో పెట్టాడని ఆయన సహచరులు చెప్పారు. ఏపీలో తనకు పీసీబీలో ఉద్యోగం వచ్చిన తరువాత అందులో జాయిన్ కావాలంటే ఇక్కడ ఎన్ఓసీ తీసుకోవాలని అందుకోసం ఇక్కడకు వచ్చి తన డ్రాలో చూసుకుని రివాల్వర్ కనిపించడం లేదని చెప్పడం, ఆ తర్వాత తన వెంటనే తీసుకెళ్లి తుపాకీని విజయవాడ లాడ్జి మరిచిపోయినట్లు చెప్పడం.. ఇలా పొంతన లేని మాటలతో కాలయాపన చేస్తున్నారు.. టాస్క్‌ఫోర్స్‌ను ఉరికిస్తున్నారు తప్ప అసలు రహస్యం ఇప్పటికీ భానుప్రకాశ్ నోటివెంట బయటకు రావడం లేదు. ఇప్పటికే ఆ తుపాకీ ఎన్ని చేతులు మారిందనేది ప్రస్తుతం పోలీస్‌శాఖలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా తుపాకీ కుదువ పెట్టి మొదట్లో ఐదు లక్షలు తెచ్చుకున్న తర్వాత మళ్లీ పైసల కోసం వెళ్తే అది అమ్మేస్తానని చెప్పడంతో ఆ తుపాకీని రాయలసీమ గ్యాంగ్స్‌కు అమ్మేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో ఎంత నిజముందో తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నించినా చిన్న క్లూ కూడా దొరకడం లేదని ఓ సీనియర్ ఆఫీసర్ చెప్పారు. అసలు సర్వీస్ రివాల్వర్ విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా అంటూ పోలీసులే మాట్లాడుకుంటున్నారు. మరోవైపు సస్పెన్షన్‌కు గురైన అధికారుల నుంచి సర్వీస్ గన్స్ స్వాధీనం చేసుకోవడం లేదని తెలుస్తుంది. 9ఎంఎం పిస్టల్‌కు సంబంధించి బుల్లెట్లు కూడా బయట దొరకవని పోలీసులు అనుకుంటున్నారు. ఏదేమైనా గన్ మిస్సింగ్ వ్యవహారం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది.

# చిన్నకోడూరు మండలంలో విషాద ఘటన

**చెక్ డ్యామ్‌లో పడి ఇద్దరు బాలలు, మహిళ మృతి**

**ప్రజా దీవెన, సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. కస్తూరిపల్లిలో చెక్ డ్యామ్‌లో పడి ముగ్గురు మృతి చెందారు. ఇద్దరిని రక్షించబోయి మహిళ కూడా మృతి చెందారు. ఐదు రోజుల క్రితం బతుకుదెరువు కోసం బిహార్ నుంచి వచ్చిన రెండు కుటుంబాలు కస్తూరిపల్లిలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం కిరణ్ కుమార్ (12), బిర్జు (6) చెక్ డ్యామ్ వద్ద స్నానం చేసేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో పడిపోయారు. ఇది గమనించిన ఉమాదేవి (32) వారిని రక్షించబోయి తానూ నీటిలో పడిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో ముగ్గురి మృతదేహాలను బయటకు తీయించారు. మృతుల్లో తల్లి, కుమారుడు ఉన్నారు.



# పంజాగుట్ట ఆలయంలో బండి పూజలు

**మోదీ గోత్నామాలతో అర్చన**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పంజాగుట్టలో ఉన్న శ్రీదుర్గా భవాని ఆయలంలో కొలువైన దుర్గామల్లేశ్వర స్వామిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోత్రనామాలతో ఆయన అర్చన చేయించారు. ఆలయ కమిటీ కేంద్ర మంత్రిని శాలువాతో సన్మానించింది. ఆలయంలో కొలువైన దుర్గాభవాని అమ్మవారు, మేధా దక్షిణామూర్తి స్వామిని కూడా ఆయన దర్శించుకుని పూజలు చేశారు. కేంద్ర మంత్రిని పూలమాల, శాలువాతో ఆలయ కమిటీ సత్కరించింది. సుమారు 15 నిమిషాల పాటు శ్రీదుర్గాభవాని ఆలయంలో కేంద్ర మంత్రి గడిపారు. సోమనాథ్ ఆలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన సందర్భంగా బీజేపీ పార్టీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వం నిర్వహిస్తోంది. వెయ్యేళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఆ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడింది. అయితే ఆలయ పునర్ నిర్మాణం చేపట్టి 75 ఏళ్లు అవుతున్నది. 1951లో ఆ ఆలయాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.

# శ్రీవారిని దర్శించుకున్న తలసాని



**ప్రజా దీవెన, తిరుమల :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి దర్శనం అనంతరం బయటికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని తలసాని ఆకాంక్ష వెలిబుచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది. హైదరాబాద్, తెలంగాణపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని పెంపొందించడంలో కేటీఆర్ కీలక కృషికి గానూ ఈ ఆహ్వానం అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ది ఇండియా వి ఇమాజిన్ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు భారత్, దక్షిణాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్, సాంస్కృతిక రంగ నిపుణులు హాజరుకానున్నారు. గతంలో ఈ సదస్సుల్లో నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, జైరాం రమేశ్, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించారు. తాజాగా కేటీఆర్‌కు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం విశేషం. తెలంగాణను టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో కేటీఆర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఆహ్వానం అందిందని నిర్వాహకులు ప్రెస్‌నోట్‌లో తెలిపారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో తొలి రోజు జరగబోయే సదస్సులో పాలన, అభివృద్ధి, పబ్లిక్ పాలసీలపై చర్చ జరగనుంది. ఇక రెండో రోజు హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, గ్లోబల్ ఎకానమీ అంశాలపై చర్చ జరగనుంది. రెండో రోజు జరిగే ఈ సమావేశంలోనే కేటీఆర్ ప్రసంగించనున్నారు.

# ఏకశిల వెంచర్‌లో ఉద్రిక్తత

**పోలీసుల ముందే పరస్పర దాడులు**

**ప్రజా దీవెన, మేడ్చల్ :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ రెవెన్యూ పరిధిలో ఏకశిలా వెంచర్‌లో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఇరువర్గాల పరస్పర దాడులతో ఆ ప్రాంతం రణరంగంలా మారింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గత కొన్నాళ్లుగా ఏకశిలా ప్లాట్ల యజమానులు, ఏకశిల భూములను కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్లాట్ యజమానులను అక్కడికి వెళ్లనీయకుండా.. ఏకశిలా వెంచర్ చుట్టూ వెంకటేష్ అనుచరుల పహారా ఉండేది. యాజమానులను భయభ్రాంతులకు గురిచేసి, దౌర్జన్యానికి దిగడంతో వెంకటేష్ అనుచరులపై పోచారం పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. కొంతకాలం పోచారం పోలీసులు ఏకశిలా వెంచర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెటింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏకశిలా వెంచర్‌లో సర్వే కోసం వచ్చిన అధికారులను ఎ÷-లాట్ల యజమానులు అడ్డుకుని, ఆందోళనకు దిగారు. శనివారం ఏకశిలా ప్లాట్ల యజమానులు కొందరు అక్కడికి వెళ్లగా.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనుచరులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు చేసేందుకు వచ్చిన పోచారం పోలీసుల ఎదుటే ఇనుప రాడ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలు పోచారం, మేడిపల్లి పీఎస్‌లలో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి.

# యంత్రాలనే కాకుండా ప్రజల నాడీ పట్టుకోండి

మొదటి పేజీ తరువాయి

కావాలని కోరారు. రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య విధానాలను మరింత బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయి అనుభవం ఉన్న వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైద్యులు తమ అమూల్యమైన సూచనలు అందిస్తే విధాన నిర్ణయాల్లో పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రాణరక్షణ కోసం ప్రభుత్వం, వైద్యులు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. గుండెపోటు మరణాలను నివారించేందుకు పాఠశాల స్థాయి నుంచే చర్యలు చేపట్టాలని సీఎం అభిప్రాయపడ్డారు. వైద్యులు స్వచ్ఛందంగా పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు సీపీఆర్ నేర్పిస్తే, భవిష్యత్తులో అనేక ప్రాణాలు కాపాడవచ్చని విశ్లేషించారు. ఈ సందర్భంగా సీఎం చమత్కరిస్తూ.. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ, సమాజంలోని సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని




వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరం లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోందని, వైద్య రంగంలోనూ తెలంగాణ అత్యుత్తమంగా నిలవాలని ఆకాంక్షించారు.

# 'తెలంగాణ'కు ఆర్థికసాయం



- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# భక్తుల సంఖ్యకు అనుగుణంగా మేడారంలో మెడికల్ క్యాంపులు


**తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక**

**వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఃజాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

# పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

**దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు**



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే య-ువకుడిని దుండగులు అతి సమీపంనుంచి కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు. కైలాష్ మృతికి న్యాయం చేయాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా రెండు రోజులనుంచి నిరసనలు కొనసాగుతున్నాయి.

# ప్రైవేటు జీవితాలతో పరుహాసమా

**నిరాధార వార్తలతో అధికారుల ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు**

**మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు హేయం**

**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చించడం బాధాకరమని, వాస్తవానికి దూరంగా కథనాలు అల్లడం సరికాదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియా సంస్థలో తప్పుడు కథనాలు ప్రసారం కావడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎంతో కష్టపడితే తప్ప ఉన్నత స్థానాలకు చేరుకోలేరని, అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించి వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ తీరుపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు ఆ పార్టీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం, ఓట్ల కోసం దేవుడి పేరు వాడుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తామని సవాల్ విసిరారు. కేసీఆర్ కేవలం ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్ రావు ఆందోళన చెందుతున్నారని, కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని, కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాల పేర్లు మార్చడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, అసలు ఆయా జిల్లాలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు.

# ఆల్మంట్ కిడ్‌పై ఆంక్షలు

**ఆల్మంట్ కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్- కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.

# హమాలీల రక్షణ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** రాష్ట్రంలోని హమాలీ కార్మికుల సంక్షమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దశలవారిగా ఆందోళనలు-పోరాటాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలి నెహ్రూ గంజ్ కార్యాలయం ముందు సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ హమాలీలు వ్యవసాయ మార్కెట్, కూరగాయలు, పండ్ల మార్కెట్, ఎఫ్.సి.ఐ, సిమెంట్, గోదాములో సివిల్ సప్లై, జిసిసి, బేవరేజస్, బజారు ముఠా, ఐకెపి, హమాలీలు, గ్రామీణ హమాలీలు, రైస్ మిల్, ఆయిల్ మిల్, రైల్వే, ఆర్టీసీలో పనిచేసే హమాలీందరి సంక్షమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షమ పథకాలు అమలు చేసి పేద హమాలీందరిని ఆదుకోవాలని కోరారు. హమాలీలు తమ ఒంటిపై బరువులు మోసి ఎగుమతులు దిగుమతులు చేసి ఈ సమాజానికి అన్ని రకాల సరుకులను అందిస్తూ సమాజాభివృద్ధిలో పారిశ్రామిక ఉత్పత్తి రంగాలలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఇంత చాకిరి చేసిన వీరికి ప్రభుత్వం నుండి పి.ఎఫ్. ఈ.ఎస్.ఐ, బోనస్ ప్రమాద బీమా ఆరోగ్య భీమా వంటి చట్టబద్ధహక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. 30,40 సంవత్సరాలు మూటలు మోసి ముసలితనం వచ్చిన తర్వాత వారికి ఎలాంటి భద్రత ఈ ప్రభుత్వాలు కల్పించడం లేదు. 55 సంవత్సరాల వయసు పైబడిన హమాలిందరికీ కనీసం రూ.9000- రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీల సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా ఆందోళనలు జనవరి 5 నుండి జనవరి 18 వరకు సంతకాల సేకరణ చేయాలని, జనవరి 19న తహశీల్దార్ కార్యాలయాలు, ఫిబ్రవరి 9న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించాలని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. హమాలీల శ్రమతో ప్రభుత్వానికి ప్రభుత్వ (ప్రైవేట్ మార్కెట్లు ఎఫ్సిఐ, సివిల్ సప్లై బేవరేజ్, కోల్డ్ స్టోరేజ్ నుండి కోట్ల రూపాయల ఆధాయం ప్రభుత్వానికి వస్తున్నా హమాలీల సంక్షమానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా బిల్లులు చెల్లించాలి. హమాలీలు లోడింగ్ అన్ లోడింగ్ చేస్తున్నప్పుడు నెట్స్ కడుతున్న ప్పుడు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయినా కాళ్ళు చేతులు నడుములు విరిగిన ఆదుకునే దిక్కులేదు. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదన్నారు. హమాలీల రక్షణ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం వెంటనే హమాలీలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ నల్లగొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, పట్టణ నాయకులు గంజి రాజేష్, హమాలి యూనియన్ కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మపతి, వీరబాబు, దూదిమెట్ల వెంకన్న, కృష్ణయ్య,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

**అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం**

**ప్రజా దీవెన, వాషింగ్టన్ :** అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.




## ఇరాన్‌లో ఇంతింతై వటుడింతై

**కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ప్రభుత్వం**

**ప్రజా దీవెన, టెహ్రాన్ :** ఇరాన్‌లో దాదాపు రెండు వారాలుగా కొనసాగుతున్న నిరసనలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. వీటిపై ఉక్కుపాదం మోపుతోన్న అక్కడి ప్రభుత్వం.. ఆందోళనలు విరమించకుంటే తీవ్ర చర్యలు తప్పవని మరోసారి హెచ్చరికలు చేసింది. వీటిల్లో పాల్గొనేవారిని శత్రువుగా పరిగణిస్తామని, మరణశిక్ష అభియోగాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించినట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. దేశంలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను ఇరాన్ ప్రభుత్వం ఇటీవల నిలిపివేసింది. దీంతో అక్కడ ఏం జరుగుతుందనే విషయం బాహ్య ప్రపంచానికి తెలియడం కష్టమైంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనల్లో ఇప్పటికే 72 మంది ప్రాణాలు కోల్పోగా, 2300 మందిని భద్రత సిబ్బంది కస్టడీలోకి తీసుకున్నట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల సంఘాలు పేర్కొన్నాయి. అయితే, వాస్తవంగా మృతుల సంఖ్య 200లకు పైగా ఉండవచ్చని పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇరాన్ పౌరులకు అండగా ఉంటామని చెబుతోన్న అమెరికా.. నిరసనకారులపై హింసకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని సుప్రీం లీడర్‌ను హెచ్చరిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్‌తో ఆటలాడొద్దని ఈ మేరకు అమెరికా విదేశాంగశాఖ మంత్రి పేర్కొనడం గమనార్హం. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ మాత్రం ఆందోళనకారులపై అణచివేత కొనసాగుతుం దన్నారు. దేశద్రోహానికి పాల్పడేవారు, అభద్రతను సృష్టించేవారు, విదేశీ ఆధిపత్యాన్ని కోరుకునేవారిపై అభియోగాలు నమోదు చేస్తామని ఇరాన్ అటార్నీ జనరల్ స్పష్టం చేశారు. వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. ఈ విషయంలో ఎటువంటి దయ చూపించే ప్రసక్తే లేదన్నారు.

## యూపీలో దారుణ ఘటన

**దళిత మహిళ హత్య.. కుమార్తె కిడ్నాప్.. రంగంలోకి దిగిన పోలీస్ బృందాలు**

**ప్రజా దీవెన, లక్నో :** ఒక యువకుడు దళిత మహిళను హత్య చేశాడు. ఆమె కుమార్తెను కిడ్నాప్ చేశాడు. ఈ సంఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో యువతిని కాపాడి నిందితుడ్ని అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 8న కప్సద్ గ్రామానికి చెందిన దళిత మహిళ, 20 ఏళ్ల కుమార్తె కలిసి నడుస్తూ తమ పొలానికి వెళ్తున్నారు. స్థానిక వైద్యుడి వద్ద కాంపౌండర్‌గా పనిచేసే 22 ఏళ్ల పారస్ కాలువ గట్టు వద్ద ఆ మహిళలను అడ్డుకున్నారు. యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ప్రతిఘటించిన ఆమె తల్లిపై కొడవలితో దాడి చేశాడు. యువతిని కిడ్నాప్ చేసి పారిపోయాడు. కాగా, గాయపడిన దళిత మహిళ అరుపులు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో ఆ గ్రామంలోని దళిత కుటుంబాలు ఆగ్రహంతో రగిలిపోయాయి. భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఆమె కుమార్తెను రక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు, అధికారులు, రాజకీయ నేతల హామీతో నిరసన విరమించారు. దళిత మహిళ మృతదేహానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. మరోవైపు నిందితుడు పారస్‌కు మరికొందరు వ్యక్తులు సహకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కిడ్నాపైన యువతిని కాపాడేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. అయితే సీఎం ఆదిత్య నాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలైన బీఎస్పీ, ఎస్పీ, కాంగ్రెస్ మండిపడ్డాయి. నిందితులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించాయి.

## బంగ్లాలో ఆగని దాడులు

**దుండగుల దాడిలో మరో హిందువు హత్య**

**ప్రజా దీవెన, ఢాకా :** కొంత కాలంగా బంగ్లాదేశ్ లో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్లో భాగంగా మరో హిందువు కన్నుమూశాడు. సునమ్‌గంజ్ జిల్లాలో ఓ అల్లరి మూక చేతుల్లో జై మహాపాత్రో అనే హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యోదంతం తీవ్ర కలకలం రేపుతోంది. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లాలో జరిగిన భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల అంశాన్ని ఆధారంగా చేసుకొని గురువారం 19 ఏళ్ల జై మహాపాత్రపై అమీరుల్ ఇస్లాం అనే వ్యక్తితోపాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ దాడిలో మహాపాత్రో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. హత్య వార్త తెలియగానే స్థానిక హిందూ సమాజం, మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ఢాకాలోని పలు ప్రాంతాల్లో శనివారం నిరసన ప్రదర్శనలు జరిగాయి. 'జై మహాపాత్రోకు న్యాయం ' కావాలంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్య అనంతరం దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. 35 రోజుల్లో 11 మంది హిందువుల చనిపోయినట్లు సమాచారం.

## అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం

**సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్**

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్టు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. అయితే.. హువాజియా స్వస్థలం వివరాలు సహా ఆమె భారత పర్యటనకు గల ఉద్దేశమేంటో తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.

# స్వాభిమాన్ పర్వ్

**సోమనాథ్ దేవాలయంలో మోడీ ప్రత్యేక పూజలు**

**ఆలయంపై మొదటి దాడి జరిగిన వెయ్యేళ్లు**

**స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా ఓంకార్ మంత్ర, మెగా డ్రోన్ షో**

**నేడు ప్రత్యేక ప్రార్థనలు**

**ప్రజా దీవెన, అహ్మదాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.

సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా



108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

## నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

**ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు**

**రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం**

**ప్రజా దీవెన, అమరావతి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వాయుగుండం వల్ల ఏపీలో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రస్తుతం దక్షిణ భారత తీరం వైపు పయనిస్తోందని తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, శ్రీలంక తీర ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వాయుగుండం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో మేఘావృత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తూర్పు దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా వర్షపాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతితో పాటు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపై పూర్తిగా లేకపోయినా, దాని అనుబంధ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి.



ముఖ్యంగా బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తీవ్ర వాయుగుండం ఉత్తర శ్రీలంకలోని ట్రింకోమలీ జాఫ్నా మధ్య ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గంటకు సుమారు 13 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం వాయువ్య దిశగా కదులుతోందని తెలిపారు. ఈ వాయుగుండం శ్రీలంక తీరాన్ని దాటే సమయంలో ఆకాశం మేఘావృతంగా ఉండడంతో పాటూ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏపీ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా తీర ప్రాంతాల్లో సముద్రం ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. వర్ష సూచన ఉన్న జిల్లాల్లోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోత దశలో ఉన్న పంటలను రక్షించుకోవాలని పేర్కొన్నారు. నీటి నిల్వలు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. పంట పొలాల్లో కాలువలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించింది. ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే 24 నుంచి 48 గంటల్లో వర్ష తీవ్రత క్రమంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. శ్రీలంక తీరం దాటిన తర్వాత వాయుగుండం బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అయితే స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు అనూహ్యంగా కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఆత్మవిశ్వాసం అన్నింటా విజయం

**చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి**

**మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి**

**వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్**

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని



ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను

ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన ÷ర్ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# అంతరాష్ట్ర థర్ ముఠా సభ్యుల అరెస్ట్

**ఆదమరిస్తే అరనిమిషంలో అంతా గాయబ్**

**బస్సుల్లో బంగారు ఆభరణాల దొంగను అరెస్టు చేసిన నల్గొండ జిల్లా పోలీసులు**

**నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ జి ల్లాలో సంచలనం సృష్టించిన బ స్సులో భారీ మొత్తంలో బంగారు ఆ భరణాల చోరీ కేసును ఛేదించారు నల్లగొండ జిల్లా పోలీసులు. జిల్లాలోని చిట్యాల పోలీస్ స్టేషన్ పరి ధిలో గతేడాది డిసెంబర్ 5వ తేదీన టీఎస్ 01 టీ2 2756 నెంబరు గల బ స్సులో భారీ మొత్తంలో బంగారు ఆ భరణాల చోరీ జిల్లాలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. సదరు కేసును సవాలుగా తీసుకు న్న జిల్లా ఎస్పీ హైవే ల వెంట ధాబా ల వద్ద ఆగి ఉన్న బస్సులను లక్ష్యం గా చేసుకొని ప్రయాణికుల బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న ముఠాలను అదుపులోనికి తీసుకొ వాలని రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక బృందా లు సిఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎస్, ఇన్స్పెక్టర్ ఎం. జితేం దర్ రెడ్డి పర్యవేక్షణలో కేసును ఛే దించటానికి వివిధ ప్రాంతాలలో ప ర్యటించి ఎటువంటి ఆధారాలు ల భించని కేసును అత్యదునిక సాం కేతిక పరిజ్ఞానం ఉపయోగించడం ద్వారా ఇట్టి నేరానికి పాల్పడిశీది మధ్యప్రదేశ్ రాష్ట్రం థర్ జిల్లాకు చెందిన అలవాటుపడిన నేరాస్తులు గా గుర్తించినారు.

ఈ క్రమంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఇట్టి రెండు ప్రత్యేక బృందాల ను మధ్యప్రదేశ్ రాష్ట్రనికి పంపిం చారు. ఇట్టి ప్రత్యేక బృందాలు 15 రోజుల పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో పర్యాటిం చి అత్యదునిక సాంకేతిక పరిజ్ఞానం తో నేరస్తులపై ప్రతెక నిఘా ఉంచి మధ్యప్రదేశ్ రాష్ట్రం మనవార్ పో లీస్ స్టేషన్ పరిధిలోని ఉమర్బాన్ క్రాస్ రోడ్డు వద్ద ఒక నిందితుదడిని అదుపులోకి తీసుకొని విచారణ చే యగా అతడు తన సహచరులు అ ఫ్రష్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, జాబర్ ఖాన్, ఉమర్ ఖాన్లతో కలిసి పైన పే ర్కొనబడిన నేరాన్ని చేసినట్టుగా అంగీకరించాడు. గత కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్రం లో హైవేలపై ప్రయాణించే బస్సుల ను లక్ష్యంగా చేసుకుని దొంగతనాల కు పాల్పడుతున్నట్లు అంగీకరించా డు. విచారణలో భాగంగా గతంలో కూడా ఇట్టి ముఠా 2022 మరియు 2023 సంవత్సరం లో కూడా విజ యవాడ హైవే పై ఇవే ప్రదేశాలలో హోటల్ ల వద్ద ఆగి ఉన్న బస్సు నుండి భారీ మొత్తంలో డబ్బులను మరియు బంగారు ఆభరణాలను దొంగలించినట్టు వివరించాడు. నిడితుదిని మునవ్వర్ న్యాయస్థా నం నందు హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ పై జిల్లాకు తీసుకరావడం జరిగిందని ఎస్పీ శనివారం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. నిందితుడి వద్దనుం డి రూ.85 లక్షల విలువైన 60 తు లాల బంగారు ఆభరణాలు స్వా ధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి ముఠా సభ్యులను గతంలో చే సిన పాతనేరాలను వెలికితీసి సమ గ్ర విచారణ కై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు.




నిందితుల్లో షా అల్లా రఖా ( 30) తో పాటు ముఠా సభ్యులను సిఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీ ఎస్, ఇన్స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతి భ కనపరిచిన చిట్యాల సర్కిల్ ఇ న్స్పెక్టర్ నాగరాజు,సి.సి.ఎస్ ఎస్ఐ శివకుమార్, సి.సి.ఎస్ హెడ్ కాని స్టేబుల్ విష్ణువం-ర్ధనగిరి, పుష్పగిరి, నాగరాజు, కానిస్టేబుల్స్ వెంకటేష్, సాయికుమార్ , జూనేద్ , శివరాజు, మహేశ్, కమల్ కిశోర్, చిన్న బాబు ఇతర సిఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎస్ సిబ్బందిని ఎస్పీ ప్ర త్యేకంగా అభినందించి రివార్డును ప్రకటించారు.

# వీబీజీరామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

**ప్రజలకు ఉపాధి, పల్లెలకు పాల నాహక్కులు పునరుద్ధరించాలి**

**నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష డు పున్న కైలాష్ నేత**



**ప్రజా దీవెన, నల్లగొండ:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హ క్కును కాలరాస్తూ గ్రామ పంచాయ తీలకు రాజ్యాంగ బద్ధంగా లభించి న అధికారాలను నిర్వీర్యం చేసిందని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్య క్ష డు పున్న కైలాష్ నేత ఆరోపించా రు. మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ చట్టం (మన్ రే గ) స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అ జీవిక మిషన్ (గ్రామీణ) చట్టం (వీబీ జీ రామ్ జీ) గ్రామీణ ప్రజల జీవితా లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూ పుతోందన్నారు. శనివారం ఆయన నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. ఈ చట్టం ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకర మైన విధాన మార్పులను పూర్తిగా తిరస్కరిస్తున్నామని చెప్పారు. వీబీ జీ రామ్ జీ చట్టం ద్వారా అనే క మార్పులు తీసుకొచ్చారని 'ఉపా ధి హక్కు' పథకం వలన గతంలో ప్ర జలు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేదని, ఇప్పుడు వీ బీ జీ రామ్ జీ చట్టం వల్ల కేంద్ర ప్ర భుత్వం నోటిఫై చేసి బడ్జెట్ కేటా యిస్తేనే ప్రజలకు పని లభిస్తుంద న్నారు. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పని కోరే వీలుండేదని, ఇప్పుడు వీ బీ జీ రామ్ జీ చట్టం కింద కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీల్లో మా త్రమే పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. గతంలో ఏడాది పొడవు నా ఉపాధి కల్పించేవారని, ఇప్పు డు వ్యవసాయ సీజన్ లో 60 రో జుల పనులపై నిషేధం విధించారని విమర్శించారు.దీని వల్ల కూలీలకు పని అవకాశాలు తగ్గి తక్కువ వేత నాలకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ద్రవ్యోల్బణానికి వేతనాలను అను సంధానం చేయడంతో పని చేసిన వాటికి వేతనాలపై హామీ లేని పరి స్థితి కేంద్రం తీసుకొచ్చిన మార్పుల ద్వారా ఏర్పడిందని, గతంలో ఎ లాంటి నిబంధనలు లేకుండా వేత నాలు, పెంపు ముందస్తు గానే ప్రక టించినట్టు అందుబాటులో ఉండే వని, ఇప్పుడు కొత్త చట్టంతో పంచా యతీలకు నిర్ధారిత హామీలు లేవని కేంద్రం నిర్ణయించిన మేరకే వేత నా లు ఉంటాయని వివరించారు. ప్రస్తుతం పనులు 'గ్రామసభ నిర్ణ యం'పై కాకుండా 'ఢిల్లీ' నిర్ణయం'పై ఆధార పడి ఉంటాయి. పాత చట్టం లో గ్రామసభలు, పంచాయతీలు ప నులు వాటికయ్యే ఖర్చులను నిర్ణ యించేవని, ఇకపై పనులను, ని ధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయి స్తుం దన్నారు. గతంలో పనులకు సంబంధించిన వే తనాలు 100 శాతం కేంద్రం నుండే వచ్చేవని, ఇప్పుడు కేంద్రం 60 శాత మే భరిస్తే మిగతా 40 శాతం భారం రాష్ట్రంపై పడుతోందని, ఈ నేప థ్యంలో రాష్ట్రాలపై ఆర్థికభారంతో నిధుల కొరత, నిధుల మంజూరు లో జాప్యం జరిగే అవకాశాలున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్,జిల్లా సీనియర్ నాయకు లు కన్నారావు, ఎండి ముంతాజ్ అలీ, చింతపల్లి వెంకటయ్య, గౌత మ్, పగిళ్ల శివ, పోలగొని వెంకట్ గౌ డ్, శ్రీనివాస్, సిహెచ్ శంకరయ్య, ర మేష్ బ్రహ్మదేవర,ముత్యాల ఆంజ నేయులు, మజీద్, నాగార్జున గౌడ్ పాల్గొన్నారు.

# ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ హామీ అమలు



**నాంపల్లి: ప్రజా దీవెన** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇచ్చిన హామీని 24 గంటల్లోనే పూర్తి చేసి తన మాటను నిలబడంతో ఈ ఎల్ వి ఫౌండేషన్ కు నాంపల్లి మండల కేంద్రంలోని కళాశాల విద్యార్థులు సిబ్బంది కి ఆనందం ఆకాశాన్నింటింది ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక్క రోజులోనే మీ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు ఇచ్చిన హామీ లో భాగంగా శనివారం బోరు బండిని పంపించి కళాశాలలో 300 ఫీట్ల మేర బోరును వేయించారు. నీరు సమృద్ధిగా పడటంతో కళాశాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ , సిబ్బంది ఈ ఎల్ వి భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దామెర సహదేవ్, పానగంటి మహేష్ గౌడ్, తల్లోజు ప్రవీణ్ , నలిమెల నరేష్, కళాశాల అధ్యాపకులు, మొగుదల నరసింహ, ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు

# ప్రచార జాతను జయప్రదం చేయండి



**నాంపల్లి ప్రజా దీవెన :** ఆదివారం రోజున నాంపల్లి మండలం కేంద్రం నుండి నాంపల్లి మండల వ్యాప్తంగా జరిగే సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగే ప్రచార జాతను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య అన్నారు కార్మికులకు నాలుగు లేబర్ కోడ్లు ఎంత ప్రమాదకరమో అదే విధంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మార్చటానికి బిజెపి సర్కార్ ఎలా చూస్తుందో తెలియజేయడానికి మరియు రైతులను ఇబ్బందుల్లో నెట్టే విద్యుత్ సంస్కరణ బిల్లులు రద్దుకై జరిగే ప్రజలంతా కార్మికులంతా పాల్గొని ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలకు తెలియజేయడానికి మూడు సంఘాల సమన్వయంతో వెళ్తున్నామని జాతను జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అన్నెపాక రమణయ్య, బూరుగుల రాములు, మారిపాక అంజయ్య,రేవెల్లి అనిల్ , ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి: పద్మావతి రెడ్డి.**



**ప్రజా దీవెన,కోదాడ :** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే నవమాద పద్మావతి రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవర్గవ వ్యాప్తంగా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల బొకేలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ చిమిర్యాల సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త గురవయ్య, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి కోదాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, కాంగ్రెస్ నాయకులు ఇర్ల నర్సింహారెడ్డి నాగిరెడ్డిఅబశ్రీశ్రీ పులి వెంకటేశ్వర్లు వివిధ గ్రామ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులపై బాధితులు ఆందోళన చెందవద్దు: పద్మావతి రెడ్డి

**ప్రజా దీవెన,కోదాడ :** కోదాడ పట్టణ పెద్ద చెరువు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న372 కుటుంబాలకు గత వారం రోజుల క్రితం గ్రీన్ ట్రిబ్యునల్ నుండి నోటీసులు రావడం వెనక బిఆర్ఎస్ నాయకుల కుట్ర దాగి ఉందని కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు శనివారం అంబటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆమె మాట్లాడుతూ ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లో సహించబోనని సృష్టించేశారు నాకు ఓట్లేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే సమయం వచ్చిందని తెలిపారు పేదలపై కేసులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతల ప్రయత్నాలను విఫలం చేస్తామని ఆమె తెలిపారు గత రెండు వారాలుగా గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి నోటీసులు రావడం బాధాకరమని దీనిపై ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు 10 సంవత్సరాల అధికారంలో ఉండి చెరువులను, ప్రజల భూములను కాపాడలేని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక కోర్టులు అడ్డం పెట్టుకొని పేద కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తుందని పేద ప్రజలను భయపెట్టడం బెదిరించటం బిఆర్ఎస్ సంస్కృతిని కోదాడ ప్రజలను ఎవరు భయపెట్టలేరని అని స్పష్టం చేశారు బాధిత కుటుంబాల తరఫున గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో కౌంటర్ కేసు దాఖలు చేస్తానని ఆమె తెలిపారు ఒక కుటుంబాన్ని కూడా అన్యాయం జరగనీయనని భరోసా ఇచ్చారు ప్రభుత్వం తరుపున తనే స్వయంగా న్యాయపోరాటం లో ముందు ఉండి నడిపిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు బిఆర్ఎస్ నేతల మాటలకు ప్రజల మోసపోవద్దని పదేళ్ల పాలనలో చేసిన మోసాలు గుర్తుపెట్టుకోవాలని ఆమె పిలుపునిచ్చారు ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతానని బిఆర్ఎస్ రాజకియా కుట్రలను ప్రజలు తిప్పికొడతారని పద్మావతి రెడ్డి ధీమా ఎక్కం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కేఎల్ఎన్ ప్రసాద్ 25వ వార్డు నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ,కందర బోయిన వీరస్వామి ,అంబాటికర్ర వెంకట్ అంబటికర వెంకన్న పాల్గొన్నారు



# వైభవంగా సాగిన పాదయాత్ర



ప్రజా దీవెన,కోదాడ: పట్టణంలోని స్థానిక కోదండ రామాలయం నుండి బండపాలెం శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు రామిశెట్టి కృష్ణవేణి ఆధ్వర్యంలో భక్తులు సాగించిన పాదయాత్ర కనుల విందుగాను,వైభవంగా సాగింది , భక్తి పారవశ్యం తో సాగిన ఈ పాదయాత్ర లోదాదాపు 300మంది భక్తులు పాల్గొన్నారు. వేంకటేశ్వరస్వామికి, అమ్మవారికి విశేషపూజలుభజనలు నిర్వహించారు. దైవదర్శనానంతరము తీర్థ ప్రసాదాలు భక్తుల అందజేశారు దాతల సహకారంతో. మజ్జిగ ప్యాకెట్లలను భక్తులుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో, ఆలయచైర్మన్ ముడుంబై వేణుగోపాలాచార్యులు, మాజీచైర్మన్ ముడుంబై వరదరాజస్వామి, స్థానాచార్యులు ముడంబై లక్ష్మణాచార్యులు, అర్చకులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, ముడుంబై జగన్, డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల జగన్నాథచార్యులు, రన్ సీ రంగాచార్యులు, నూనె సులోచణ, మంగమణి,కనగాల రాధాకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ జర్నల్‌ను ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజా దీవెన, హైదరాబాద్:** జర్నలి స్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉం దని రాష్ట్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అ న్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ రూపొందించిన ప్రెస్ క్ల బ్ జర్నల్ ను మంత్రి సచివాల యం లో శనివారం ఆవిష్కరించారు. తెలుగు ఇంగ్లీష్ భాషల్లో ప్రతినెల ప్రె స్ క్లబ్ జర్నలను రూపొందించడం అభినందనీయమని పొంగులేటి సందర్భంగా ప్రశంసించారు. ఈజ ర్నల్లో జర్నలిస్టులకు సంబంధించి న సమకాలిన అంశాలు పొందుపర చడం సంతోషకరమని పొంగులేటి చెప్పారు. ప్రెస్ క్లబ్ నూతన పాలక మండలి ఏర్పడి మూడు నెలలు అ యినప్పటికీ జర్నలిస్టుల సంక్షమ అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను రూపొందించామని ప్రెస్ క్లబ్ అధ్య క్షలు ఎస్ విజయకుమార్ రెడ్డి ప్ర ధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల మంత్రికి వివరించారు. ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరె న్స్ సౌకర్యం కల్పిస్తున్నామని ఇది ఎంతో ఉ పయోగకరంగా ఉంటుంద ని మంత్రికి వివరించారు.



జర్నలి స్టు ల కోసం ప్రెస్ క్లబ్ చేపట్టే కార్యక్రమా లకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ప్రెస్ క్లబ్ జర్నల్ ఆవిష్కరణ కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షలు ఏ. రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, ప్రెస్ క్లబ్ కా ర్యవర్గ సభ్యులు శంకర్ శీగ, ఎన్ . ఉమాదేవి, రచన ముడుంబై, వనం నాగరాజు, అమిత్ బట్టు తదితరు లు పాల్గొన్నారు.

# ఇకపై డీలర్ వద్దే రిజిస్ట్రేషన్

**వ్యక్తిగత వాహనాలకు ఆర్టీఏ ఆఫీ సులకు వెళ్లాల్సిన అవసరముండదు**

**15 రోజుల్లో అందుబాటులోకి రానున్న సాఫ్ట్‌వేర్**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగా ణ రాష్ట్రంలో కొత్తగా వ్యక్తిగత వా హనాలను కొనుగోలు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ కార్యాల యాలకు వెళ్లాల్సిన అవసరం లే కుండా ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. గత ఏడాది డిసెంబరు 19న రవాణా శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో డీలర్ల వద్దనే వ్యక్తి గ త వాహనాల రిజిస్ట్రేషన్ చేయా ల ని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదే శంతో యంత్రాంగం ఆ మేరకు తద నను గుణంగా సంస్కరణలను చేప ట్టింది. ఈ క్రమంలో తెలంగాణ ర వాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి తా జాగా ఉత్తర్వులు జారీ చేశారు. వాహనాల అమ్మకం డీలర్ల వద్దనే రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అ వ సరమైన సాఫ్ట్‌వేర్‌ను 15 రోజుల్లో పూర్తి చేయాలని అందులో ఆదేశా లు ఇచ్చారు. గతంలో వాహన కొ నుగోలుదారులు తాత్కాలిక రిజి స్ట్రేషన్‌ను(టీఆర్) డీలర్ వద్ద చే సు కునే వారు కాని శాశ్వత రిజిస్ట్రేష న్‌కు ఆర్టీఏ కార్యాలయాలకు వెళ్లా ల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో కార్యాలయాల్లో ముడుపులు ఇస్తేనే పనులు జరు గుతాయన్న విమర్శలు లేకపోలేదు. వీటన్నింటి దృష్టితో సమస్య పరి ష్కారంగా డీలర్ వద్దనే వ్యక్తిగత వా హనాలకు రిజిస్ట్రేషన్ చేసుకునే వి ధంగా అధికారులు నిర్ణయం తీసు కున్నారు. పలు రాష్ట్రాల్లో కేంద్ర రోడ్డు రవా ణా, రహదారి మంత్రిత్వశాఖ ఆధ్వ ర్యంలో వాహ న్, సారథి పోర్టల్‌ల ద్వారా షోరూం లోని డీలర్ వద్దనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. రా ష్ట్రంలో ఈ పోర్టల్ లు పూర్తి స్థాయి లో అందుబాటులోకి రావడానికి ఆ రు నెలల సమయం పట్టే అవకాశా లు ఉ ఒడడంతో వెంటనే ఈ నిబం ధనలను అమలుచేయడానికి ప్ర త్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నా రు. కొత్త వాహనదారులు పాటించా ల్సిన విధానం ...అధీకృత డీలర్ వద్ద శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం దర ఖాస్తు చేయాలంటే పలు పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉ ఒటుంది. అం దులో భాగంగా వాహనం ఇన్వా యిస్, ఫారం-21(విక్రయ ధ్రువీకరణ, ఫారం-22 (రోడ్డు అనుకూలత ధ్రువీకరణ), బీమా ( ఇన్సూరెన్స్) పత్రం, కొనుగోలుదారుల చిరునా మా ధ్రువీకరణ( అడ్రస్ ప్రూఫ్) లతో పాటు మరో వాహనం లేదని డిక్లరే షన్ పత్రం అప్‌లోడ్ చేయాల్సి ఉం టుశీది. కొనుగోలుదారుల ఫొటో సంతకం స్కాన్ కాపీ, వాహనం ఇం జిన్, ఛాసిస్ నంబర్ల ఫొటోలు, అవ సరం మేరకు రవాణా శాఖ నిర్దే శిం చే ఇతరేతర పత్రాలు సమర్పించా ల్సి ఉంటుంది.

ఇక డీలర్ నుంచి వచ్చిన వాహన కొనుగోలుదారుల దరఖాస్తులను రి జిస్టరింగ్ అథరిటీ/ అదనపు రిజి స్టరింగ్ అథరిటీ పరిశీలించి నిబం ధనల మేరకు పత్రాలను ఆమోదిం చడం లేదా తిరస్కరించడం చేస్తుం ది. రిజిస్ట్రేషన్ పత్రాన్ని(ఆర్‌సీ) స్పీడ్ పోస్ట్ ద్వారా కొనుగోలుదారులకు పంపిస్తారు. అధీకృత డీలర్ల వద్ద ఉ న్న వాహనాల నిల్వలపై వెహికిల్ ఇ న్‌స్పెక్టర్/ఆర్టీవో/డీటీసీ/జేటీసీ/ ర వాణా కమిషనర్ ఎప్పుడైనా తని ఖీలు చేపట్టవచ్చని నిబంధనలు వెల్లడిస్తున్నాయి.

# మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఓరుగంటి బ్రహ్మం



**ప్రజా దీవెన, కోదాడ :** పట్టణములోని స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చక్కర చిన్నపరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మిల్లర్స్ సర్వసభ్య సమావేశం అబశ్రీశ్రీనూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. అసోసియేషన్ అధ్యక్షునిగా ఓరుగంటి వెంకట బ్రహ్మం,ప్రధాన కార్యదర్శిగా కొత్త బ్రహ్మయ్య,కోశాధికారిగా నరేంద్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా పశ్యా నవీన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మట్టా కృష్ణారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, గౌరవ సలహాదారులుగా జి సత్యనారాయణ, కే నర్సిరెడ్డి లను మిల్లర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బ్రహ్మం మాట్లాడుతూ తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మిల్లర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మిల్లర్లు ఎదుర్కొనే ఏ విధమైన సమస్యలకైనా సామరస్య పూర్వక పరిష్కార మార్గాలకు ప్రయత్నిస్తానన్నారు. అధికారులకు, మిల్లర్లకు, హమాలీలకు సమన్వయకర్తగా పనిచేస్తూ వివాదరహితంగా మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యతలను నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సాంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలి: బాణాల వసంత



**ప్రజా దీవెన, కోదాడ ;** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను బావి తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రేస్ బాలికల కళాశాలలో చైర్మన్ బాణాల వసంత విద్యార్థులకు పిలుపునిచ్చారు శనివారం సంక్రాంతి సంబరాలు ముందుగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినిల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత మాట్లాడుతూ పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు నేటి తరం విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో కళాశాలలో సంక్రాంతి పండుగ వేడుకలను నిర్వహించామని తెలిపారు. సంక్రాంత్రి పండగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షంచారు. విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల పోరాట సమితి కన్వీనర్ లోక్యా నాయక్



**ప్రజా దీవెన దేవరకొండ :** ఉమ్మడి నేరేడు గుమ్మ చందంపేట నాయిని నరసింహారెడ్డి మండలం లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల మారముల అడవి ప్రాంతంలో గిరిజన ప్రాంతాలు జీవిస్తూ ఉద్యమం కోసం పోరాడితే మా ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ముందుకొచ్చి తెలంగాణను తెచ్చుకుని ఈ ప్రాంతమైన అచ్చంపేట పట్టి గ్రామానికి చెందిన జరుపల లోక్య నాయక్ నాయక్ ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల కుటుంబానికి ఒక ఉద్యోగం 500 గజాల ఇంటి స్థలం తో పాటు నెలకు 30.000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు ఇలాంటి ఊసంబంధించిన స్థలంతో పాటు 20 వేల పింఛన్ ఉద్యమ 500 గజాల ఇల్లు ఉద్యమకారులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డు ఇవ్వాలి ఆర్టీసీ బస్సులు ఫ్రీ బస్ పాస్ సౌకర్యం కల్పించాలి రైల్వే విమానం ప్రయాణంలో ప్రత్యేకంగా రాహితి కల్పించాలి ఉద్యమకారులకు నామినేట్ పోస్టులు కల్పించాలి ఆరు డిమాండ్ డిమాండ్ల కొరకు రాష్ట్రంలో ఉద్యమకారులు పోరాటం చేసి మన హక్కులను సాధించాలని ఉద్యమకారులు తెలియపరుస్తూ దేవరకొండ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ .. ఉద్యమకారుడు. మీ లోక్యానాయక్ తెలిపారు ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో గెలిపించే లక్ష్యం. ఉమ్మడి చందంపేట మండలంలోని 12 సర్పంచులు గెలిపించుకున్న రాబోయే ఎంపీటీసీ ఎలక్షన్లో విజయకేతనాన్ని ఎగరవేస్తూ ముందుంటామని తమరు అందరికీ

# శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ & స్కిల్స్

**ప్రజా దీవెన దేవరకొండ :** హెవీ మోటర్ డ్రైవింగ్ స్కూలు ఄ స్కిల్సు ఆఫీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే లిశ్రీ నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణం డిండి రోడ్డులో మీనాక్ష ప్లాజాలో తాటికోల్ గ్రామానికి చెందిన తోటపల్లి రాము నిర్వహిస్తున్న భారీ వాహనాలు నడపడం కోసం డ్రైవింగ్ శిక్షణ ఇచ్చే కార్యాలయం ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# లోకాయుక్త సంచలన నిర్ణయం

**జనగామ జిల్లా ఘటనపై సుమోటో కేసు నమోదు**

**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగా ణ రాష్ట్రంలో భూ భారతి రిజిస్ట్రేష న్ అక్రమాలపై లోకాయుక్త సంచల న నిర్ణయం తీసుకుంది. జనగామ జిల్లాలో జరిగిన ఘటనను సుమోటోగా కేసు నమోదు చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. భూ భార తి చట్టాన్ని వాడుకుని ప్ర భుత్వ ఖ జానాకు భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవా లని హెచ్చరికలు జారీ చేసింది. వివరాల్లోకి వెళ్తే జనగామ జిల్లా కేం ద్రంలో ఒకే రోజు రూ. 8 లక్షల రూపా యల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పక్కదారి పట్టించిన ఘటన బయటకు రావ డంతో లోకాయుక్త సుమోటోగా కే సు నమోదు చేసింది. భూ భార తి లో జరిగే కుంభకోణానికి సీసీఎల్ఏ టెక్నికల్ టీమ్ సహకరిస్తున్నట్లు అ నుమానాలు వ్యక్తమవుతున్న సం దర్భంలో సమగ్ర విచార జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రె వెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ క మిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ శా ఖ కమిషనర్, ఐజీ, మీ సేవ కమి ష నర్, జనగామ జిల్లా స్టాంపులు రి జిస్ట్రేషన్ల అధికారులకు లోకాయుక్త

# పెర్కకొండారం నకు చెందిన శ్రీనివాస్ రెడ్డికి సామాజిక సేవకు డాక్టరేట్




**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి డాక్టరేట్ లభించింది. భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ ఫీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు ఏజె ఇంటర్నేషనల్ బెంగళూరు లో యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ తంగవేణి చేతుల మీదుగా శ్రీనివాస్ రెడ్డి కి డాక్టర్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించి అభినందించారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన శ్రీనివాస్ రెడ్డి మెగా రక్తదాన శిబిరాలు,ఉచిత మెగా వైద్య శిబిరాలు, వేసవిలో చలివేంద్రాలు,రెడ్ క్రాస్ లో యూత్ వాలంటీర్ గా ఎంతో మందికి రక్తాన్ని సేకరించారు. కరోనా సమయం లో ఎంతో మందికి సేవ చేసి నల్లగొండ జిల్లాలో శ్రీనివాస్ రెడ్డి గుర్తింపు పొందారు. డాక్టరేట్ పొందిన మరెడ్డీ శ్రీనివాసరెడ్డి ని పలువురు అభినందించారు.

# నేడు మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య విగ్రహ ఆవిష్కరణ



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం ఉప్పలంచ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత బండారు మల్లయ్య విగ్రహాన్ని 11 న ఆదివారం ఉదయం 10 గంటలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిషరింస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ మల్లయ్య ను గత సంవత్సరం గ్రామానికి చెందిన కొంతమంది హత్య చేశారు. మల్లయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమరం రెడ్డి కోరారు.

# విద్యార్థులు ఫార్మా రంగంలో రాణించాలి: సుబ్బారావు




**ప్రజా దీవెన, కోదాడ:** ఫార్మసీ విద్యను అభ్యసించే విద్యార్థులు ఫార్మా రంగంలో రాణించి మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోదాడ ప్రముఖ వైద్యులు ఝాన్సీ సుబ్బారావు అన్నారు శనివారం తేజ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ఫెస్ట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ. ఫార్మా రంగంలో భారతదేశం చాలా అభివృద్ధి చెందిందని,ఫార్మసీ విద్యార్థులు తమ సబ్జెక్ట్ లలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తేజ ఫార్మసీ కళాశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఫార్మా కంపెనీ లలో ఉద్యోగాలు సంపాదించి ఉద్యోగాలు సం మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకొని ఉన్నత స్థాయిలో ఉన్నారని , తేజ ఫార్మసీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. చదువు తో పాటు విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉ ఒడాలని తెలిపారు గత,35 సంవత్సరాలు పైగా ప్రైవేట్ విద్యా సంస్థలు స్థాపించి, ఎందరో విద్యార్థులకు తక్కువ ఫీజులతో, సేవా దృక్పథంతో నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తేజ ఫార్మసీ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి,ప్రిన్సిపాల్ పి. యాదగిరి రెడ్డి,యం యస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ ,అధ్యాపకులు కవిత, సాహితి, సల్మా,వీరకుమారి, అంజుమ్, అఫ్రీన్,నిఖత్, మణి,సిబ్బంది ప్రవీణ,అరుణ,జి. నాగేశ్వర రావు,బి. నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిజానికి వన్నెతెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

**అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారం వాస్తవం కాదు**

**ఏకార్డుకైనా అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయి**

**జర్నలిస్టు సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం**

**జీవో 252లో మార్పులు చేర్పులు తీసుకొస్తాం**

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానం**

**జర్నలిస్టు సంఘాలతో సమావేశంలో సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి**





**ప్రజా దీవెన, హైదరాబాద్:** జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృ త్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివి ధాలా అండదండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ ఒక్కరి గౌరవాన్ని తగ్గించాలని గాని, చిన్నబుచ్చాలనిగాని తమ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు. జీవో 252 పై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో 14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమావేశంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని వారు ప్రస్తావించిన అంశాలను విజ్ఞప్తులను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుం టామని జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇచ్చా రు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతా యని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న సుమారు 23వేల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య కంటే ఈ సారి ఇచ్చే కార్డుల సంఖ్య ఎక్కువ ఉంటుందని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో దేశం లోనే తెలంగాణ రాష్ట్రం మొదటిరుసలో ఉందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాస్త్రీయ పద్దతిలో అధ్యయనం చేయడం జరిగిందని పలుమార్లు సమావేశాలు నిర్వహించామని అంతేగాక దేశ వ్యాప్తంగా ఉన్ననియమ నిబంధనలను పరిశీలించడం జరిగిందని ఫలితంగా కొత్త కార్డుల మంజూరులో కొంత జాప్యం జరిగిందని అన్నారు.

మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డుకు ఎలాంటి వ్యత్యాసం లేదని అక్రిడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతి ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని మరోమారు స్పష్టం చేశారు. తాము అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడం లేదని కానీ ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గాను ప్రభుత్వ పరంగా సర్క్యులేషన్, ఇతర సంబంధిత వివరాలను ఖచ్చితంగా సేకరిస్తామని, ఛార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికేట్ల పరిశీలన కూడా చేస్తామని దీనివలన అసలైన పత్రికలు, పాత్రికేయలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో మండలానికో విలేకరి ప్రాతిపదికన గాక జనాభా వారీగా అక్రిడిటేషన్‌లు మంజూరు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంలో కూడా ఆలోచిస్తామని , దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని అన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని క్రీడా, సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం తప్పక ఉంటుందని స్పష్టం చేశారు. మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రిడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

దేశంలోని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని తెలియజేశారు. సమావేశంలో పలువురు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు ఇండ్ల స్థలాలు, పెన్షన్, బస్‌పాసులు, పాత్రికేయులకు బీమా తదితర అంశాలను ప్రస్తావించగా మంత్రి పొంగులేటి సావధానంగా వారికి సమాధానమిచ్చారు.

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై కొంతమంది ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై మంత్రిగారు స్పందిస్తూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశాన్ని పరిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమిని అప్పగించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మొదటికి వచ్చిందని అయినా కూడా ఇండ్ల స్థలాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు ఎటువంటి కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐ&పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ సామాజిక వర్గం సంక్షేమం కోసమే సంఘం ఏర్పాటు



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్రంలోని కమ్మ సా మాజిక వర్గం వారి అభివృద్ధి, సంక్ష. మం కోసమే తెలంగాణ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య ఏర్పడిం దని సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పినపాక ప్రభాకర్ రావు తెలిపారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అధ్యక్షులుగా, సివిఆర్ ఛా నల్ అధిపతి చలసాని వెంకటే శ్వరరావు గౌరవ అధ్యక్షులుగా ఈ సమాఖ్య ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ కమ్మవారి సేవా సంఘా ల సమాఖ్య రూపొందించిన 2006 క్యాలెండర్ ను శనివారం నల్గొండ పట్టణంలోని కమ్మ సామాజిక వర్గం వారితో కలిసి రాష్ట్ర నాయకులు పినపాక ప్రభాకర్ రావు, శివాజీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ అరికపూడి గాంధీ అధ్యక్షతన రాష్ట్రంలో ఉన్న 64 సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి కమ్మవారి సేవా సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం కమ్మ సంఘానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించిందని, దానిపై కొన్ని వివాదాలు ఉన్నాయని, ఆ వివాదాలను తొలగించి ఆ భూమిలో మంచి భవనాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ భవన సముదాయం పూర్తయితే దాని ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామీణ కమ్మ సంఘాలను బలోపేతం చేసుకోవడంతోపాటు కమ్మ సామాజిక వర్గం లో ఉన్న పేదవారు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆర్థిక సహాయం అందజేయడానికి కృషి చేస్తున్నామని, ఇప్పటికే గత సంవత్సరంలో ప్రతి సంఘం నుండి ముగ్గురు పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో స్కాలర్షిప్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని చెప్పారు. కమ్మ సామాజిక వర్గం లోని పేద విద్యార్థులను గుర్తించి వారంతా ఉన్నత చదువులు చదువుకోవడానికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంఘాలు సహకరిస్తే రాష్ట్ర సంఘం తరపున దానికి రెండు మూడు ఇంతలు ఎక్కువ కలిపి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్ కోడె, డాక్టర్ సుచరిత కొసరాజు, రామకృష్ణ చిలుకూరి, కార్యవర్గ సభ్యులు బండారు రమేష్, కొల్లు సుబ్బారావు, బండారు రమణ, ముప్పా వెంకటరత్నం, బండారు కళారాణి, బండారు అనూష, బండారు రామాంజనేయులు, కంటమనేని సాంబశివరావు, బండారు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ :** భారత్ భవిత పాఠశాల, పానగల్ రోడ్ యందు సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాన్ డెంట్, మోదుగు జ్యోతి, ప్రిన్సిపల్ మోదుగు సత్తిరెడ్డి, ఇంచార్జీ లక్ష్మ , కార్తిక్, ఉపా ధ్యాయులు, సుధాకర్, ఉమ, విజయలక్ష్మ, అనిత , కావ్యశ్రీ, సుమలత, సమీనా బేగం, స్వాతి, ఆయాలు - రేణుక ఉ సరస్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీకార ప్రచారాలు

### ఇప్పటికే సగం సచ్చినా... ఇంకా కోపముంటే ఇంత విషమివ్వండి

### మహిళా ఐఏఎస్‌పై నిరాధార కథనాలు మంచిది కానేకాదు



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగాణలోని కొన్ని మీడియా సంస్థలపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటో గ్ర ఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీ వ్రంగా స్పందించారు. ఆయా మీడి యా సంస్థలు నిరాధార ఆరోపణల తో జీవితాలతో ఆడుకుంటారా అం టూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై ప్రసారం చేసిన నిరాధార కథనాల కు సదరు యాజమాన్యం వెంటనే క్షమాపణ చెప్పాలని, ప్రసారాలు నిలిపివేయాలని లేదంటే దేవుడికే వదిలేస్తానని భావోద్వగంతో వ్యా ఖ్యలు చేశారు. నా కొడుకు చనిపో యినప్పుడే నేను సగం చనిపోయా, ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దని అప్పీల్ చేశారు. తనపై, మహి ళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసా రం అవడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడా రు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సర్వ సాధారణమని, వాటిని తా ము తట్టుకుంటాము కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టు కుంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. మా మీద వేస్తే మేము, మా కుటుం బసభ్యులు, బంధువులు బాధప డతారని తెలవదా, కథనాలు ప్రసా రం చేసిన, రాసినవారు మేము చేసి నట్లు కళ్ళతో అంటూ ఆగ్రహం వ్య క్తం చేశారు. దేవుడు అంటే నాకు న మ్మకం, నేను తెలిసి ఏ తప్పు చే యను. నా కొడుకు చనిపోయిన ప్పుడే నేను సగం చనిపోయా, ఇం కా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తార ని అంటూ నేను తప్పు చేస్తే దేవు డు శిక్షస్తాడని ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలుచేయాలనే కుట్ర జరుగుతోం దని వ్యాఖ్యానించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాల ని రాష్ట్ర డీజీపీని ఆయన కోరారు.

**మహిళా ఐఏఎస్ పై కథనాలు గర్హనీయం....**

మహిళా అధికారు లపై చెప్పలేని భాషలో కొన్ని ఛాన ల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండిం చారు. మహిళా అధికారులను బది లీ చేసే అధికారం ముఖ్యమంత్రి కే ఉంటుందని, జిల్లా మంత్రులకు చె ప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని గుర్తు చేశారు. ఎంతో కష్టపడితే ఐఏ ఎ స్, ఐపీఎస్ అవుతారని, అలాం టి వారిపై నిరాధారశీగా అబాశీడా లు వేయొద్దని హితవు పలికారు. మహిళా అధికారులను మానసి కం గా ఇబ్బంది పెట్టడం సరికాదన్నా రు.

**ప్రమాదాల సమయంలో హెలి కాప్టర్ వినియోగిస్తాం....**

సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రో డ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కో మటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎ క్కువ అవుతోందన్నా రు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు, ఈ రోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుం దని, రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చె ప్పామని వివరించారు. ప్రత్యామ్నా య రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లా లని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులె న్సను ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. ఎమర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని ప్రమా దాల సమయంలో అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలి స్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

**సినిమా రంగం గురించి వదిలేశా...**

సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మా ట్లాడుతూ సినిమా ఇండస్ట్రీ గురిం చి పట్టించుకోవడం మానేసినట్లు తె లిపారు. సినిమా టికెట్ల ధరల పెం పుపై తన దగ్గరకు రావొద్దని చెప్పా నని, దీంతో ఎవరూ తనను కలవ డానికి రావడం లేదని చెప్పారు. పు ష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అ ప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కో సం తన దగ్గరకు రావొద్దని చెప్పాన ని గుర్తు చేశారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమా కూ టికెట్ రేట్లు పెంచిన విషయం త నకు తెలీదని చెప్పారు. టికెట్ల రే ట్ల పెంపుపై తాను సంతకం చేయలే దని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

**ఐఏఎస్ అధికారుల సంఘం ఆక్షపణ...**

మహిళా ఐఏఎస్ అ ధికారిపై వస్తున్న నిరాధార కథనా లను తెలంగాణ ఐఏఎస్ అధికారు ల అసోసియేషన్ తీవ్రంగా ఖండిం స్తూ ఆక్షేపించింది. నిరాధార కథనా లు ప్రసారం చేసిన మీడియా సంస్థ లపై ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియే షన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళా ఐఏఎస్‌పై ప్రచారం చేస్తున్న తప్పు డు కథనాన్ని తక్షణమే అన్ని ప్లా ట్‌ఫామ్స్ నుంచి తొలగించాలని హె చ్చరించింది. లేనిపక్షంలో సదరు మీ డియా హౌజ్‌పై న్యాయపరంగా ముందుకు వెళ్తామని వార్నింగ్ ఇ చ్చింది. బేషరతుగా క్షమాపణలు చె ప్పాలని డిమాండ్ చేస్తూ అసత్య ప్ర చారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఐఏఎస్ అధికారుల అసో సియేషన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.

ఇదిలా ఉండగా ఇటీవల మంత్రికి, ఓ మహిళా ఐఏఎస్ అధికారికి మధ్య ప్రేమాయణం అంటూ ఓ మీడియా సంస్థలో కథనం ప్రసారమవడం తెలంగాణలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. సదరు మహి ళా అధికారికి మంత్రి ప్రత్యేకంగా పో స్టింగ్‌లు ఇప్పిచ్చారంటూ జోరుగా ప్రచారం జరిగింది. మీడియా సంస్థ ప్రసారం చేసిన కథనం సోషల్ మీ డియాలో వైరల్‌గా మారింది. ఈ క థనంపై తెలంగాణ ఐఏఎస్ అధి కారుల సంఘం స్పందిస్తూ సదరు మీడియా సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కథనం వల్ల ఐఏఎస్ అ ధికారి పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించడం సరికాదని పేర్కొంది. ఇలాంటి నైతికత లేని జర్నలిజం సివిల్ సర్వీస్ అధికారులతో పాటూ సమాజానికి చెడ్డ పేరు తెస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవ హారానికి సంబంధించి ఐఏఎస్ అధి కారికి వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సం ఘం డిమాండ్ చేసింది.

# వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

## హైదరాబాద్- విజయవాడ మధ్య వాహనాలు బారులు

## ప్రత్యామ్నాయా రూట్లలో వెళ్లాలని పోలీసుల సూచన




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళు తుంటారు. వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ఎ÷-లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉ ంటుంది. పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగులూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని.. నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే. హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లేందుకు ఓఆర్ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని.. వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ మీదుగా కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

# బీసీ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

## ఫీజుల బకాయిలను విడుదలతో చిత్తశుద్ధినిరూపించుకోవాలి

## బీసీ విద్యార్థి క్యాలెండర్ ఆవి ష్కరణలో జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తాము అధికారంలోకి వస్తే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులను చెల్లిస్తామని, ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలయిన ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదని బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు నేడు హైదరాబాదులోని బీసీ భవన్ లో బీసీ విద్యార్థి సంఘం జాతీయ కమిటీ రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లిస్తున్న ప్రభుత్వం బీసీ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, పదివేల ర్యాంకు నిబంధనకు నేపంతో ఉన్నత విద్యను అభ్యసించే పేద బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజులు చెల్లించకుండా ఉన్నత విద్య నుండి బీసీ విద్యార్థులను పొమ్మనకుండా పొగ పెడుతుందని ఆయన అన్నారు గత ప్రభుత్వం మూడు సంవత్సరాలు అలాగే ఈ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలు మొత్తం ఐదు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో లక్షలాదిమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఫీజులరి నెంబర్స్మెంటు నిధులు విడుదల చేయకపోవడంతో అటు ప్రైవేటు విద్యాసంస్థలు, ఇటు పేద విద్యార్థులు నలిగిపోతున్నారని, కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు పై ఉన్న శ్రద్ధ పేద విద్యార్థులపై ప్రభుత్వానికి లేదని ఆయన ఆరోపించారు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోతే సంక్రాంతి పండుగ తర్వాత వేలాదిమంది విద్యార్థులతో సచివాలయాన్ని ముట్టడిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు ఎం చంద్రశేఖర్, జాజుల లింగం, బి మని మంజరి, డాక్టర్ రమ, ఇంద్ర రజక, పిట్ల శ్రీధర్, గూ డూరు భాస్కర్, కాంపాటి వెంకట్, సంధ్యారాణి, సుజాత, వెంకటేష్ గౌడ్, బండిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

## రూ.2.58 కోట్లు కొల్లగొట్టిన సైబర్ మోసగాళ్లు

## ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ. 2.58 కోట్లు కొల్లగొట్టారు. స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ. 2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

# బెల్లంపల్లి ఏరియా వైభవానికి తన వంతు కృషి

## సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**ప్రజా దీవెన, మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియా వైభవానికి తన వంతు కృషి చేస్తున్నానని సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. త్వరలో ఖైరిగూడా ఓపెన్ కాస్ట్ మూసివేతకు గురవుతుండగా అంతలోపే నూతన ప్రాజెక్టులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. మహావీర్ ఖని ఓపెన్ కాస్ట్ ప్రతిపాదిత ప్రాంతాలను బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ-ఁభాస్కర్ రెడ్డితో కలిసి శనివారం ఎంవీకే-1, 2, 3, 5, 6 మూసివేసిన గనుల ప్రాంతాలను, మాదారం టౌన్ షిప్, నర్సాపూర్ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ ఏర్పాటుకు వస్తున్న అడ్డంకులు, అనుకూల అంశాలపై స్థానిక అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ప్రాజెక్టులతోనే ఏరియాకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఓపెన్ కాస్ట్‌ల ఏర్పాటుకు అందరూ సహకరించాలన్నారు. ప్రస్తుతం ఉ న్న పోటీ ప్రపంచంలో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి ఉ త్పాదకతలో ఒడిదుడుకులు ఎదుర్కొంటుందని, సాధ్యమైనంతవరకు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, నాణ్యమైన బొగ్గు వెలికి తీసేందుకు అందరూ సమన్వయంతో సహకరించాలన్నారు. మేనేజర్ మహేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీధర్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

## రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం



**ప్రజా దీవెన, హైదరాబాద్, :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ. 3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని సర్వే నెంబరు 44లో తప్పుడు పత్రాలతో 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 159 సర్వే నెంబర్‌లోని భూమి పత్రాలతో సర్వే నెం. 44లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎకరంన్నర వరకు ఇమ్రాన్ అనే వ్యక్తి కబ్జా చేయగా అతనిపై కేసు నమోదైంది. అలాగే మరో 5 ఎకరాలను కూడా ఆక్రమణల చెర నుంచి హైడ్రా విడిపించింది. మియాపూర్ - బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా చెరువు కట్టపై 200 మీటర్ల మేర మట్టి పోసి ఏర్పాటు చేసిన 18 షెట్టర్లను కూడా హైడ్రా తొలగించింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. సర్వే నెం. 44లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించారు. అందులోని అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూమిపై పడిందని నిర్ధారించిన హైడ్రా అధికారులు.. సమగ్ర విచారణ జరిపి మక్తా మహబూబ్ పేటలోని ఆ భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డులు పెట్టారు.

# ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం

## సుమారు 5.14 లక్షల మందికి లబ్ది

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ నిర్ణయాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు , వారి కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఒక ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ కీలక వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసే క్రమంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం తమ కుటుంబ సభ్యులుగా భావిస్తుందని, అందుకే వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ భారీ బీమా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో ప్రభుత్వం ఇప్పటికే విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరిపిందని, పక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా గత ప్రభుత్వం వదిలివెళ్లిన బకాయిలను సైతం ప్రతి నెలా క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ప్రమాద బీమా పథకమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం చూపుతున్న వేగం ఉద్యోగ వర్గాల్లో హర్షాన్ని కలిగిస్తోంది. గతంలోనే సింగరేణి, ట్రాన్స్‌కో, జెన్కో, ఎస్పీడీసీఎల్ , ఎన్పీడీసీఎల్ వంటి కీలక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమాను ప్రభుత్వం విజయవంతంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ చొరవతో ఇప్పటికే సింగరేణిలో పనిచేస్తున్న 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, విద్యుత్ సంస్థల్లోని 71,387 మంది ఉద్యోగులకు రక్షణ కవచం లభించింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాల ఉద్యోగులకు కూడా ఈ 1.02 కోట్ల బీమాను వర్తింపజేయడం ద్వారా దేశంలోనే తెలంగాణను ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలుపుతున్నామని భట్టి విక్రమార్క గర్వంగా ప్రకటించారు. ఈ బీమా పథకం ప్రమాదవశాత్తు ఏదైనా అనర్థం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన వ్యక్తుల అరెస్ట్

## తుర్కపల్లి మండలం మాదాపూర్ లో ఘటన

## ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన ఘటన శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ లో చోటు చేసుకుంది. తుర్కపల్లి ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ గ్రామ శివారులో గుప్తనిధుల కోసం కొందరు వ్యక్తులు తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం రావడంతో.. పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి చాకచక్యంగా వ్యవహరించి తవ్వకాలు జరుపుతున్న ఆరుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తవ్వకాల కోసం వాడిన హిటాచీ, కారుతో పాటు పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పులి కుమారస్వామి (ఈసీఐఎల్), రామినేని కృష్ణకిశోర్(విజయవాడ), పాబోలు శ్రీనివాస్(విజయవాడ), ఆకుల నరసింహా రావు(విజయవాడ), పల్లపు వేణు (బొమ్మలరామారం)పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు మూడనమ్మకాలు, క్షుద్ర పూజలను నమ్మి మోసపోవద్దనిఅబశ్రీశ్రీ సూచించారు. గుప్తనిధుల తవ్వకాలు, క్షుద్ర పూజలకు సంబంధించి ఏదైనా దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉ ంచుతామని ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపారు.

# అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం

## నమాజ్ చేసేందుకు యత్నించిన కాశ్మీర్ యువకుడు

**ప్రజా దీవెన, అయోధ్య :** అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ య-ఁవకుడిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్‌లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది సమీపంలో ఆ య-ఁవకుడు నమాజ్‌కు ప్రయత్నించినట్టు సమాచారం. కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన యువకుడు గేట్ డీ1 ద్వారా రామాలయంలోకి ప్రవేశించాడు. అతనిని కశ్మీర్‌లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు. రోవైపు.. రామాలయానికి 15 కిలోమీటర్ల లోపు నాన్-వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శుక్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్-వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రింకులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీపై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది.నవీ ముంబయి వేదికగా ముంబయి- ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్‌లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్‌గా నిలిచింది. ఆమె తర్వాత దిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది.కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్‌ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్‌గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్‌ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్‌గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్‌లో నాట్ సీవర్ టాప్‌లో ఉంది. ఆమె 30 మ్యాచ్‌ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్ మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్ కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్‌లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్‌లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్‌లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది.ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక డాట్ బాల్స్ వేసిన రెండో బౌలర్‌గా నిలిచింది. అయితే ఈ రికార్డు షబ్నిమ్ ఇస్మాయిల్ పేరిట ఉంది. ముంబయి ఇండియన్స్ తరపున ఇస్మాయిల్ సింగిల్ ఇన్నింగ్స్‌లో 20 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది. ఇక మ్యాచ్‌విషయానికొస్తే, ఆర్సీబీ ఉత్కంఠ విజయం అందుకుంది. 155 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 7 వికెట్ల నష్టానికి ఓవర్లన్నీ (20) ఆడి అందుకుంది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో 18 పరుగులు చేయాల్సిన దశలో నదైన్ డి క్లెర్క్ (63లి పరుగులు) అద్భుతంగా పోరాడింది. తొలి రెండు బంతులు డాట్ ఆడినా, ఆ తర్వాత నాలుగు బంతులకు వరుసగా 6,4,6,4 బాది ఆర్సీబీకి అద్భుతమైన విజయం అందించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 154-6 స్కోర్ చేసింది. సజీవన్ సజన (45 పరుగులు, 25 బంతుల్లో), నికొలే కేరీ (40 పరుగులు) రాణించారు.

## ఇండియాలో బంగ్లాదేశ్ ఆడాల్సిందే



వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ మ-ుస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతా పరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# నేటినుండి భారత్ న్యూజిలాండ్ వన్డే సిరీస్





టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో తమ సన్నద్ధతను పరీక్షించుకోనుంది. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది, ఆ తర్వాత మ్యాచ్‌లు ఉంటాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉండటంతో ఈ సిరీస్ ప్రత్యేకంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన తర్వాత, ఈ స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికపై కూడా తమ సత్తా చాటుతారని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి.భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ అరగంట ముందు అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు.భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి వన్డే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. అభిమానులు స్టార్ స్పోర్ట్స్ 1 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడవచ్చు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఇటీవలి వన్డే మ్యాచ్‌ల గురించి మాట్లాడితే, టీమ్ ఇండియాదే పైచేయిగా ఉంది. గత ఐదు వన్డే మ్యాచ్‌లలో భారత్ అన్ని మ్యాచ్‌లను గెలిచింది, కొన్ని విజయాలు కూడా పెద్ద తేడాతో నమోదయ్యాయి. ఇది భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని ఖచ్చితంగా పెంచుతుంది.

### రెండు జట్ల స్క్వాడ్‌లు

భారత్ జట్టు ఇదే - శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్-కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, నితీష్ కుమార్ రెడ్డి, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ, వాషింగ్టన్ సుందర్.

న్యూజిలాండ్ టీం- మైఖేల్ బ్రాస్‌వెల్ (కెప్టెన్), ఆదిత్య అశోక్, జోష్ క్లార్క్సన్, డెవాన్ కాన్వే, జాక్ ఫౌల్క్స్, మిచెల్ హే, నిక్ కెల్లీ, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, జేడెన్ లెనోక్స్, గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ రే, విల్ యంగ్, కైల్ జేమీసన్, క్రిస్టియన్ క్లార్క్.

## కీలక రికార్డ్స్‌పై హిట్‌మ్యాన్ కన్ను



2025 ఏడాదిని ఘనంగా ముగించిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కొత్త సంవత్సరంలో బరిలో దిగేందుకు రెడీ అయ్యాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఆడనున్నాడు. జనవరి 11న వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ తాజాగా వడోదరకు చేరుకున్నాడు. అయితే కొత్త ఏడాదిలో హిట్?మ్యాన్ పలు రికార్డులు అందుకునే ఛాన్స్ ఉంది. అందులో ఒకట్రెండు ఘనతలు ఈ సిరీస్?లోనే సాధించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ ఇప్పటిదాకా 279 వన్డే మ్యాచ్?ల్లో 49.21 సగటుతో 11516 పరుగులు చేశాడు. మరో 484 రన్స్ చేస్తే వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరతాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న భారత మూడో క్రికెటర్‌గా రోహిత్ అరుదైన ఘనత ఖాతాలో వేసుకుంటాడు. భారత్ నుంచి ఇప్పటిదాకా దిగ్గజం సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ ఇద్దరే వన్డేల్లో ఈ మార్క్ అందుకున్నారు. ఓవరాల్‌గా ఏడో బ్యాటర్‌గా నిలుస్తాడు.అలాగే మరో 224 పరుగులు చేస్తే, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ (11739 పరుగులు)ను అధిగమిస్తాడు. ఇంకో 63 పరుగులు చేస్తే సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలీస్ (11579 పరుగులు) ను దాటేస్తాడు. ఈ ఇద్దరినీ ఇదే సిరీస్?లో దాటేసే అవకాశం ఉంది.ఇంటర్నేషనల్ వన్డే కెరీర్‌లో హిట్‌మ్యాన్ ఇప్పటిదాకా 96సార్లు 50ం స్కోర్లు నమోదు చేశాడు. ఇందులో 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే మరో ఆరు 50ం స్కోర్లు నమోదు చేస్తే, వన్డే కెరీర్‌లో 100సార్లు 50ం స్కోర్లు చేసిన బ్యాటర్‌గా అరుదైన రికార్డు సాధిస్తాడు.వన్డే కెరీర్‌లో రోహిత్ శర్మ ఇప్పటిదాకా 355 సిక్స్?లు బాదాడు. ప్రస్తుతం వన్డేల్లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మరో 45 సిక్స్?లు బాదితే వన్డేల్లో 400 సిక్స్‌ల మార్క్ అందుకున్న తొలి క్రికెటర్?గా నిలుస్తాడు. 18ఏళ్ల సుదీర్ఘ ఇంటర్నేషనల్ కెరీర్‌లో రోహిత్ ఇప్పటిదాకా మూడు ఫార్మాట్లలో కలిపి 50 శతకాలు నమోదు చేశాడు. మరో ఈ లిస్ట్‌లో పదో స్థానంలో ఉన్నాడు. క్రికెట్‌లో దిగ్గజాలు బ్రియన్ లారా (53), మహేల జయవర్దనే (54), హాషీమ్ ఆమ్లా (55)కు మరో 5 సెంచరీల దూరంలో ఉన్నాడు. ఈ ఏడాది ఇంకో 6 శతకాలు బాదితే వీళ్లను అధిగమించి ఏడో స్థానానికి దూసుకెళ్లే ఛాన్స్ ఉంది.

## గుజరాత్ జెయింట్స్ శుభారంభం



2026 మహిళల ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ శుభారంభం చేసింది. ఈ లీగ్?లో భాగంగా శనివారం నవీ ముంబయి వేదికగా యూపీ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 10 పరుగుల తేడాతో నెగ్గింది. 208 భారీ ఛేదనలో యూపీ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లకు 197 పరుగులకే పరిమితమైంది. లిచీఫీల్డ్ (78 పరుగులు) పోరాడింది. చివర్లో ఆశ శోభన (27 పరుగులు) మెరుపులు మెరిపించిన ఫలితం లేదు. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్ ఠాకూర్, సోఫీ డివైన్, వేర్?హమ్ తలో 2, గార్డ్?నర్, గైక్వాడ్ చెరో 1 వికెట్ పడగొట్టారు.తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే యూపీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. గుజరాత్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ కేవలం 41 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేసి జట్టును ముందుండి నడిపించారు. అనుష్క శర్మ అరంగేట్రం మ్యాచ్‌లోనే 30 బంతుల్లో 7 ఫోర్లతో 44 పరుగులు చేసి ఆశ్చర్యపరిచారు. సోఫీ డివైన్ మెరుపు ఆరంభాన్నిస్తూ 20 బంతుల్లోనే 38 పరుగులు జోడించారు. చివరిలో జార్జియా వేర్‌హామ్ (27), భారతి ఫుల్‌మాలీ (14) వేగంగా ఆడటంతో గుజరాత్ 200 పరుగుల మార్కును దాటింది. యూపీ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ 2.. శికా పాండే, డాటిన్ చెరో వికెట్ తీశారు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూపీ వారియ-ర్స్‌కు ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆశలు రేకెత్తించారు. లిచ్‌ఫీల్డ్ కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 78 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. కెప్టెన్ మెగ్ లానింగ్ (30), శ్వేతా షెరావత్, ఆశా శోభన రాణించినప్పటికీ.. గుజరాత్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌తో లక్ష్యానికి 11 పరుగుల దూరంలో నిలిచిపోయారు. గుజరాత్ బౌలర్లలో జార్జియా వేర్‌హామ్, సోఫీ డివైన్, రేణుకా సింగ్ ఠాకూర్ తలో రెండు వికెట్లు తీశారు.

## అనుష్క శర్మ విధ్వంసం..



మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడింది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్ 146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డ్‌నర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది. తన బేస్ ప్రైస్ కంటే 4.5 రెట్లు ఎక్కువ ధర పలికిన అనుష్క, తనపై యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని మొదటి మ్యాచ్‌లోనే నిలబెట్టుకుంది. అండర్-19 లెవల్ నుంచే తన ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈమె, ఇప్పుడు పెద్దల లీగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అనుష్క శర్మ కేవలం డబ్ల్యూపీఎల్‌లో మాత్రమే కాదు.. దేశవాళీ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడి 155 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లు కూడా పడగొట్టింది. అలాగే సీనియర్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున 207 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల సామర్థ్యం ఉండటంతో ఆమె భారత మహిళా జట్టులోనూ త్వరలోనే చోటు దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

## తొలిరోజే 112 కోట్లు వసూళ్లు




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.



## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

### టిక్కెట్లు ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉ ంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## చీరకట్టులో సమంత సోయగాలు..

సమంత.. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇటీవల రెండవ వివాహం చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. గత ఏడాది డిసెంబర్ 1న ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ఈషా యోగ ఫౌండేషన్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో ఏడు అడుగులు వేసింది. వివాహం అనంతరం సినిమాలపై ఫోటోస్ పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఈమె తెలుగులో నటిస్తున్న చిత్రం మా ఇంటి బంగారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై సహ నిర్మాతగా వ్యవహరిస్తూ ఉండగా.. ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సమంతతో ఇదివరకే ఓ బేబీ సినిమా చేసిన డైరెక్టర్ నందిని రెడ్డి మరోసారి మా ఇంటి బంగారం అనే సినిమాకు దర్శకత్వం వహిస్తోంది. ఇక భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి జనవరి 9వ తేదీన ఈ సినిమా నుంచి టీజర్ ట్రైలర్ ను విడుదల చేశారు. ఇందులో సమంత ఒకవైపు కోడలిగా అత్తవారి మెప్పు పొందడానికి ప్రయత్నం చేస్తూనే.. మరొకవైపు యాక్షన్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకుంది. ఈ టీజర్ ట్రైలర్ లాంచ్ లో భాగంగా థియేటర్లో సందడి చేసిన ఈమె తాజాగా అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. తెలుపు రంగు చీరకు గులాబీ వర్ణం కలిగిన బ్లౌజ్ ధరించి తన అందంతో మరింత ఆకట్టుకుంది. సింపుల్ జువెలరీతో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసిన ఈమె మరింత సింపుల్గా అభిమానుల హృదయాలను దోచుకుంది. సమంతాను చాలా రోజుల తర్వాత ఇలా సంతోషంగా ఉండడం చూసి మనసుకు హాయిగా ఉంది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా సమంత మోములో స్వచ్ఛత అభిమానులనే కాదు నెటిజన్లను కూడా ఆకర్షిస్తోంది.ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



## అందమైన ఆషీకా రంగనాధ్ అంత బోల్డ్ గానా?

దక్షిణాది హీరోయిన్లు అంటే బోల్డ్ పాత్రలకు అంత ఈజీగా కన్విన్స్ అవ్వరు. వీలైనంతవరకూ ఆ తరహా పాత్రలకు దూరంగా ఉండటానికే ప్రయత్నిస్తారు. దర్శకుడు తప్పదని పట్టుబడితే తప్ప అంగీకరించారు. అదీ పరిమితులకు లోబడే పని చేస్తామంటారు. అతిగా డిమాండ్ చేస్తే ప్రాజెక్ట్ ను వదులకోవడానికి వెనుకాడరు. ప్రత్యేకించి కన్నడ భామల్ని కన్విన్స్ చేయడం అంతకన్నా సులభం కాదు. కానీ ఓ నటి ఏరి కోరి మరి బోల్డ్ పాత్రను ఎంచుకుంది. పద్దతిగా చీర కట్టుకుని తెలుగు ఆడపడుచులా కనిపించే పాత్ర కావాలా? చిట్టిపొట్టి దుస్తుల్లో కుర్రాళ్లను కవ్వించే రోల్ కావాలా? అంటే చీర పాత్రలో ఏమంటుంది? రోటీనిటీ తప్ప కురచ దుస్తుల్లో అయితే వందశాతం న్యాయం చేస్తానంటూ ముందుకొచ్చిందో నటి. ఇంతకీ ఎవరా చిచ్చర పిడుగు అనుకుంటున్నారా? ఆమె ఎవరో కాదు బ్యూటీఫుల్ కన్నడ బ్యూటీ ఆషీకా రంగనాధ్. నాగార్జున హీరోగా నటించిన 'నా సామిరంగ'లో జోడీగా మెప్పించిన అమ్మడికి ఆ తర్వాత హిట్ పడని సంగతి తెలిసిందే. చేసిన సినిమాలేవి కలిసి రాలేదు. ఈ క్రమంలో మాస్ రాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల తెరకెక్కించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఛాన్స్ అందుకుంది. ఇందులో ఇద్దరు హీరోయిన్లు ఉండగా? ఓ హీరోయిన్గా ఆషీకా రంగనాధ్ ఎంపికైంది. మరో హీరోయిన్ గా డింపుల్ హయతిని తీసుకున్నారు. ఈ కథ చెప్పడానికి వెళ్లినప్పుడు దర్శకుడు హీరో ప్రియురాలి పాత్ర బోల్డ్ గా ఉంటుంది? మరో పాత్ర అదే హీరోకు భార్యగా నటించాలి. రెండిటిలో ఏ పాత్ర తీసుకుంటారు? మీ ఇష్టంపైనే ఆధారపడి ఉందని ఛాన్స్ ఆషీకా చేతుల్లోనే పెట్టాడు. అందుకు ఆషీకా రంగన్నాద్ గత సినిమాల్లో చీర కట్టుకుని పద్దతిగా భార్యామణి పాత్రలు పోషించానని చెప్పి ఆ బోల్డ్ రోల్ లో నటిస్తానని ఓపెన్ గా చెప్పేసింది. సినిమాలో మానస శెట్టి అనే పాత్రలో కనిపించనుంది. స్పెయిన్ లో ఉన్న ఓ పెద్ద స్పిరిట్ కంపెనీ ఎండీ తను. స్ట్రాంగ్ బోల్డ్ గర్ల్ గా ఉంటుందా రోల్. ఈ తరం మోడ్రన్ గాళ్ల్ గా కనిపిస్తానంది. కెరీర్ లోనే ఇంత బోల్డ్ పాత్ర ఇప్పటి వరకూ పోషించలేదని తెలిపింది. ఈ సినిమా తన తర్వాత కొత్త ఇమేజ్ ఏర్పడుతుందని ఆషీకా ధీమా వ్యక్తం చేసింది. మరో అమ్మాయికి భర్తగా ఉన్న వ్యక్తి జీవితంలోకి తానెళ్లిన తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి? అన్నది ఓ పాయింట్ గా హైలైట్ అవుతుందని తెలిపింది. కిషోర్ తిరుమల క్లాసిక్ డైరెక్టర్ అయినా? సీన్ డిమాండ్ చేసిందంటే రాజీ పడే దర్శకుడు కాదు. బోల్డ్ సన్నివేశాన్ని రక్తికట్టించడంలోనూ అంతే సమర్దుడు. మరి కన్నడ బ్యూటిని ఏ రేంజ్ లో ఆవిష్కరిస్తున్నాడో చూడాలి.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA